పాతకక్షల నేపథ్యంలో వ్యక్తిపై దాడి

నిలువరించేందుకు రాళ్లతో దాడులు

గాయాలతో ఆస్పత్రిలో చేరిన సురేశ్, రవి

వేంసూరు, జూలై 16 : పాతకక్షల నేపథ్యంలో ఓ వ్యక్తి ఇద్దరిపై దాడి చేయడంతో తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన వేంసూరు మండలం మర్లపాడులో మంగళవారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని భీమవరం గ్రామానికి చెందిన ఇస్సంపల్లి సురేశ్, అదే గ్రామానికి చెందిన నడ్డి రవి మధ్య కుటుంబ గొడవలు, పాతకక్షలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో మంగళవారం సాయంత్రం మర్లపాడు సెంటర్‌లో నడ్డి రవి.. ఇస్సంపల్లి సురేశ్‌పై కత్తితో దాడి చేశాడు. ఈ క్రమంలో వారిద్దరిని సురేశ్ సమీప బంధువు పల్లెపోగు సురేశ్ అడ్డుకోవడంతోపాటు స్థానికులు నిలువరించినా రవి.. సురేశ్‌పై దాడిని ఆపలేదు. దీంతో కత్తితో చేస్తున్న దాడి నుంచి తప్పించుకునేందుకు ఇద్దరు సురేశ్‌లు రవిపై రాళ్లతో దాడి చేశారు. సురేశ్ భుజంపై బలమైన గాయం కావడంతో అతడి వెంట ఉన్న ఆటోడ్రైవర్ సురేశ్‌ను తన ఆటోలో సత్తుపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించాడు. రవి తలకు కూడా బలమైన గాయం కావడంతో అతడు కూడా సత్తుపల్లి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. స్థానికులు అందించిన సమాచారం మేరకు ఎస్సై వీరప్రసాద్ ఆస్పత్రికి వెళ్లి వివరాలు సేకరించారు. బాధితులు ఫిర్యాదు చేస్తే కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని తెలిపారు. అనంతరం తీవ్రంగా గాయపడిన సురేశ్‌ను మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు.

ఖాళీ స్థలాల యజమానులకు నోటీసులు ఇవ్వాలి

నగర కమిషనర్ అభిషేక్ అగస్త్య

ఖమ్మం, జులై 16: ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని ఖాళీ స్థలాల యజమానులకు నోటీసులు ఇచ్చి ఆయా స్థలాలను శుభ్రపర్చేలా చూడాలని నగర కమిషనర్ అభిషేక్ అగస్త్య అసిస్టెంట్ కమిషనర్‌ను ఆదేశించారు. మంగళవారం శానిటేషన్ విజిట్‌లో భాగంగా మున్సిపల్ కమిషనర్15 డివిజన్‌లో పర్యటించారు. ఆ ప్రాంతంలో ఓపెన్ ప్లాట్స్ ఎక్కువగా ఉండడం వల్ల దోమలు ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నందున వర్కర్స్ తో శుభ్రపరచడం సాధ్యం కానందున జేసీపీతో శుభ్రపరిచేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అక్కడ జవాన్‌తో మాట్లాడుతూ.. చెత్త తీసుకువెళ్లే ఆటోలు, ట్రాక్టర్లు సరిగా నడుస్తున్నాయా.. రోజుకు ఎన్ని ట్రిప్పులు వేస్తున్నారు, రోజువారి కలెక్షన్‌కి రూట్ మ్యాప్ ఎలా చేసుకున్నారని జవాన్‌ని, ఎస్ఐను వివరాలు అడిగి తెలుసుకున్నారు. డోర్ టు డోర్ కలెక్షన్ ప్రతిరోజూ జరగాలని, రోజూ ఫాగింగ్ జరిగేలా చర్యలు తీసుకోవాలని, నిల్వ నీటి ప్రదేశాల్లో ఆయిల్ బాల్స్ వేయాలని, బావుల్లో బ్లీచింగ్ వేయాలని చెప్పారు. డివిజన్‌లోని వైకుంఠదామాన్ని సందర్శించి అక్కడ మెయింటనెన్స్ బాగుంది, నాటిన మొక్కలు బ్రతికేలా చర్యలు చేపట్టాలని, మొక్కలు చనిపోకుండా చూడాలని అక్కడ పనిచేసే వర్కర్‌కు చెప్పారు. వైకుంఠధామంలో కలుపును సిబ్బందిని పెట్టి శుభ్రం చేయించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

15వ డివిజన్‌లో పర్యటిస్తున్న కమిషనర్ అభిషేక్ అగస్త్య

ఆదాయ పన్ను ఎగవేతదారులపై చర్యలు

జిల్లా ఆదాయపన్నుశాఖ అధికారి ఉమామహేశ్వర్

మామిళ్లగూడెం, జూలై 16: జిల్లాలో ఆదాయ పన్ను ఎగవేతదారులపై చర్యలు తప్పవని ఆదాయ పన్ను అధికారి ఉమామహేశ్వర్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో డీడీవోలకు ఆదాయ పన్ను రిటర్న్స్ దాఖలుపై అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రభుత్వానికి ఆదాయ పన్ను ముఖ్య ఆదాయ వనరు అని, ఆదాయ పన్ను కింద వసూలయ్యే ప్రతి పైసా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల కోసం ఖర్చవుతుందన్నారు. బోగస్ పత్రాలతో ఆదాయ పన్ను ఎగవేతదారులపై ప్రాసిక్యూషన్‌తో పాటు, పెనాల్టీ అధిక మొత్తంలో ఉంటుందని, కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. కార్యక్రమంలో పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా డీడీవోలకు ఆదాయ పన్నుకు సంబంధించి రిటర్న్స్, త్రైమాసిక, వార్షిక రిటర్న్స్ ఎప్పుడు సమర్పించాలి, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆదాయ పన్ను అధికారి చైతన్య, వివిధ శాఖల డీడీవోలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఉమామహేశ్వర్

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి: మేయర్

ఖమ్మం, జూలై 16: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి భావితరాలకు మేలు చేకూర్చాలని కేఎంసీ మేయర్ పునుకొల్లు నీరజ ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వనమహోత్సవంలో భాగంగా ఖమ్మం శాంతినగర్ ఏఎస్ఆర్ కళాశాల, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో కేఎంసీ ఆధ్వర్యంలో చేపట్టిన మొక్కలు నాటే కార్యక్రమాన్ని మంగళవారం ఆమె ప్రారంభించి మాట్లాడారు. వనమహోత్సవం కార్యక్రమన్ని ఉద్యమంలా చేపట్టాలని, ఇందులో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని సూచించారు. కార్పొరేటర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులు కమర్తపు మురళి, చామకూరి వెంకటనారాయణ, షౌకత్ అలీ, వడ్డెబోయిన నరసింహారావు, సంపత్‌కుమార్, విజయకుమారి డాన్ బాస్కో తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ఖమ్మం 11వ డివిజన్ కవిరాజ్‌నగర్‌లో మేయర్ నీరజ పర్యటించి మురుగుకాల్వలు, పారిశుధ్య పనులను పరిశీలించారు. మురుగునీరు నిల్వలేకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. కార్పొరేటర్ సరిపూడి రమ, సహాయ కమిషనర్ సంపత్‌కుమార్, అధికారులు శ్రీనివాస్, శంకర్ పాల్గొన్నారు.

వర్షపునీటిని తొలగించాలని సూచిస్తున్న మేయర్ నీరజ

విద్యుత్‌శాఖలో ఉత్తమ అధికారులకు అవార్డులు

మామిళ్లగూడెం, జూలై 16: టీజీఎన్‌పీడీసీఎల్ ఖమ్మం సర్కిల్ పరిధిలో మే నెలలో ఉత్తమ పనితీరు కనబర్చిన ఏఈ, ఏడీఈ, డీఈఈ, ఎస్ఈ స్థాయి అధికారులకు ర్యాంకులను ప్రకటించారు. ఈ ర్యాంకులు అందుకున్న వారిని మంగళవారం ఖమ్మం సర్కిల్ కార్యాలయంలో ఎస్ఈ సురేందర్ అభినందించారు. ర్యాంకులు పొందిన వారిలో ఉత్తమ రూరల్ విభాగంలో నేలకొండపల్లి ఏఈ కె.రామారావు, ఉత్తమ అర్బన్ ఏఈగా ఖమ్మం టౌన్-5 ఏఈ జె.ప్రభాకర్, ఉత్తమ ఏడీఈగా ఖమ్మం టౌన్-1 ఏడీఈ సీహెచ్ నాగార్జున, ఉత్తమ ఏఈఈలు పమ్మి ఏఈఈ వి.నారాయణ ఉన్నారు. వారు నోడల్ అధికారి జీఎం నాగప్రసాద్, ఖమ్మం సర్కిల్ ఎస్ఈ సురేందర్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు.

అధికారులను అభినందిస్తున్న ఎస్ఈ సురేందర్

జిల్లా పరిషత్ పరిధిలో ముగిసిన బదిలీలు

మామిళ్లగూడెం, జూలై 16: పంచాయితీరాజ్ శాఖలోని జిల్లా ప్రజా పరిషత్ పరిధిలో ఉన్న ఉద్యోగులు, అధికారులకు బదిలీ కౌన్సెలింగ్ నిర్వహించారు. మంగళవారం డీపీఆర్‌సీలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, డీఆర్‌డీవో సన్యాసయ్య పర్యవేక్షణలో బదిలీల ప్రక్రియ చేపట్టారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం.. జిల్లా వ్యాప్తంగా బదిలీలకు అర్హత ఉన్న వారి నుంచి ప్రాధాన్యతలను స్వీకరించిన తరువాత జిల్లాలో ఖాళీగా ఉన్న స్థానాలను గుర్తించి బదిలీలను నిర్వహించారు. దీనిలో భాగంగా పర్యవేక్షకులు-11, సీనియర్ సహాయకులు-10, జూనియర్ సహాయకులు-36, రికార్డు అసిస్టెంట్లు-20, టైపిస్టులు-08, అటెండర్లు-79, వాచ్‌మెన్లు-3, ల్యాబ్ అసిస్టెంట్లు-3 మొత్తంగా 170 మందిని బదిలీ చేసినట్లు బదిలీల కన్వీనర్ జడ్పీ సీఈవో వినోద్ తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం బదిలీ చేసిన స్థానాల్లో వెంటనే విధుల్లో చేరాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. బదిలీల ప్రక్రియలో జడ్పీ డిప్యూటీ సీఈవో నాగలక్ష్మి, డీపీవో హరికిషన్ పాల్గొన్నారు.

పాఠశాల క్రీడలకు నూతన కార్యాలయం

ఖమ్మం సిటీ, జూలై 16: జిల్లా పాఠశాల క్రీడలకు నూతన కార్యాలయాన్ని డీఈవో సోమశేఖరశర్మ అనుమతితో నగరంలోని నిజాంపేట పాఠశాలలో ఏర్పాటు చేసుకున్నామని పాఠశాల క్రీడల కార్యదర్శి కే.నర్సింహామూర్తి మంగళవారం తెలిపారు. కొన్నేళ్లుగా వసతి లేనందున క్రీడాకారులతోపాటు వ్యాయామ విద్య ఉపాధ్యాయులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని అన్నారు. సమస్యను డీఈవో దృష్టికి తీసుకెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించి నిజాంపేట ప్రైమరీ పాఠశాలలో అవకాశం కల్పించారని వెల్లడించారు. జిల్లాలలోని వ్యాయామ ఉపాధ్యాయుల సహకారంతో తమ క్రీడల కార్యాలయాన్ని ఆధునీకరించుకుంటున్నామని అన్నారు.

నిజాంపేట పాఠశాలను శుభ్రం చేస్తున్న వ్యాయామ ఉపాధ్యాయులు

ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి

కూసుమంచి, జూలై 16 : వాతావరణం మంచిగా ఉంటేనే మనుషుల ఆరోగ్యం బాగుంటుందని, ప్రతిఒక్కరూ మొక్కలు నాటి వాటిని పెంచాలని ఎంపీడీవో వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. కూసుమంచిలో మంగళవారం హరితహారంలో భాగంగా మొక్కలు నాటారు. రహదారుల వెంట 'ఉపాధిహామీ' పథకంలో గుంతలు తీయించి మొక్కలు నాటారు. నీడనిచ్చే మొక్కలు రోడ్ల వెంట నాటుతున్నట్లు తెలిపారు. ప్రతి ఇంటికి మొక్కల పంపిణీ జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఏపీవో అప్పారావు, ఎంపీటీసీ ఉపేందర్, కార్యదర్శి శంకర్, ఎఫ్‌టీ తారాచంద్ పాల్గొన్నారు.

న్యూలిటిల్ ఫ్లవర్ పాఠశాలలో బోనాల సంబురాలు

పూజలు చేస్తున్న పాఠశాల యాజమాన్యం

వైరాటౌన్, జూలై 16: స్థానిక న్యూలిటిల్ ఫ్లవర్ పాఠశాలలో మంగళవారం మహిళలు, విద్యార్థులు బోనాల సంబురాలు జరిపారు. మహిళలు అమ్మవారు, విద్యార్థులు పోతురాజు వేషధారణ వేశారు. పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ పీ భూమేశ్‌రావు, డైరెక్టర్ కుర్రా సుమన్ అమ్మవారికి బోనం, నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్, డైరెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతికి, సాంప్రదాయానికి బోనం నిలువెత్తు నిదర్శనం అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ షాజీమ్యాథ్యూ, ఏవో నర్సింహారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'రుణమాఫీలో రేషన్‌కార్డు నిబంధన ఎత్తివేయాలి'

సమావేశంలో మాట్లాడుతున్న కేతినేని హరీశ్, ఇతర నాయకులు

ఖమ్మం, జూలై 16: రైతుల రుణమాఫీ హామీ అమలులో రేషన్‌కార్డు నిబంధనను ఎత్తివేయాలని టీడీపీ నాయకులు కొండబాల కరుణాకర్, కేతినేని హరీశ్, మల్లంపాటి అప్పారావు డిమాండ్ చేశారు. ఖమ్మంలోని టీడీపీ జిల్లా కార్యాలయంలో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రూ.2 లక్షల పంట రుణాలు మాఫీ చేస్తామంటూ ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన కాంగ్రెస్.. ఇన్ని నెలలు గడిచినా అమలుచేయలేకపోయిందని ఆరోపించారు. పైగా ఇప్పుడు ఎక్కువమందిని రుణమాఫీ నుంచి తప్పించడానికి తప్పుడు విధానాలతో మార్గదర్శకాలు విడుదల చేసిందని విమర్శించారు. ఆ పార్టీ నేతలు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

మండలానికి చేరుకున్న బేతుపల్లి కాలువ నీరు

పచ్చగన్నేరు కుంట వద్ద పసుపు, కుంకుమ చల్లుతున్న రైతులు

వేంసూరు, జూలై 16: బేతుపల్లి ప్రత్యామ్నాయ కాలువ వరదనీరును సత్తుపల్లిలో సోమవారం వేంసూరు, సత్తుపల్లి మండలాలకు చెందిన నాయకులు విడుదల చేశారు. ప్రత్యామ్నాయ కాలువ వరదనీరు మంగళవారం మండలంలోని పచ్చగన్నేరుకుంటకు చేరింది. స్థానిక కాంగ్రెస్ నాయకులు, రైతులు పచ్చగన్నేరుకుంట కాలువ వద్ద పసుపు, కుంకుమతో పూజలు చేసి నీటిని విడుదల చేశారు. మండలంలోని పలుగ్రామాల్లోని చెరువులకు ఈ నీటితో నింపనున్నారు.

అంగన్‌వాడీల్లో ప్రీస్కూల్ బోధన: సీడీపీవో

ఖమ్మం వ్యవసాయం, జూలై 16: పూర్వ ప్రాథమిక విద్యలో భాగంగా ఇక నుంచి అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రీ స్కూల్ తరహాలో బోధన అందించనున్నట్లు ఐసీడీఎస్ సీడీపీవో కవిత పేర్కొన్నారు. 'అమ్మ మాట - అంగన్‌వాడీ బాట' కార్యక్రమంలో భాగంగా రెండో రోజైన మంగళవారం ఖమ్మం నిజాంపేట సర్కిల్ 42వ డివిజన్‌లో నిర్వహించిన అవగాహన ర్యాలీలో ఆమె మాట్లాడారు. కాన్వెంట్లకు దీటుగా చిన్నారులకు నాణ్యమైన విద్యను అందించాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం ఈ ప్రీ స్కూల్ బోధన అందుబాటులోకి తెచ్చినట్లు చెప్పారు. మూడేళ్లు నిండిన చిన్నారులను తప్పనిసరి అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని కోరారు. అంగన్‌వాడీ టీచర్లు, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాకొయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **వైరా బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికీ తెలుపునది. ఈ క్రింది పెద్దయాలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **దుంపటి ఉదయ్‌కుమార్**, S/o : దమేష్, వయస్సు : 40 సం॥లు, **నివాసం** : ఇ.నెం. 3-58, రామాలయం స్ట్రీట్, గోపావరం, కొణిజర్ల మం॥, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇవ్వటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **3** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా, వైరా సబ్ రిజిస్ట్రారు వారి అధికార పరిధిలో కొణిజర్ల మండలం, గోపావరం గ్రామ రెవిన్యూకు చెందిన గోపావరం గ్రామ పంచాయితీలో చేరిన గోపావరం గ్రామం నందు ఖాళీ నివేశన స్థలము విస్తీర్ణము. 483.88 చ॥గ॥లు అందుగల ఇల్లు, Assessment No. 260 ఇ.నెం. 3-58గా గల ఎ.సి.సి. నిర్మాణ వైశాల్యము 530.27 చ॥అ॥లు, ఇట్టి గృహము యొక్క వయస్సు 15సం॥లు, వార్షిక అద్దె రూ.5000/-లు, విద్యుత్ సర్వీసు మీటరు మరియు గ్రామపంచాయితీ వారి నీటి పంపు యుక్తముగా, **డాక్యుమెంట్ నెం.2867/2023** గల స్థిరాస్తి గృహసహిత నివేశన స్థలమునకు హద్దులు : **తూర్పు** : గ్రామ పంచాయితీ రోడ్డు, **పడమర** : నేలపట్ల ఆనంతరామయ్య గారి స్థలము, **ఉత్తరము** : రోడ్డు మరియు నేలపట్ల ఆనంతరామయ్య గారి స్థలము, **దక్షిణం** : జస్తి లక్ష్మయ్యగారి గృహము మరియు స్థలము.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

OLD AGE HOME

★ఒంటరి హోంకేర్: వంట, ఇంటిపని, వృద్ధులకు, పేషెంట్లను, చిన్నపిల్లలను 24 గం॥ చూసుకొనుటకు మీ ఇంటివద్దకే Sr. కేర్‌టేకర్స్‌ని పంపబడును, హైదరాబాద్. 8977639664, 8977639665.

NT-325763-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

వీవీ పాలెం సమస్యలపై కలెక్టర్‌కు వినతి

రఘునాథపాలెం, జూలై 16: మండలంలోని వీ వెంకటాయపాలెం గ్రామ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌కు గ్రామస్తులు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు తొలుపునూరి దానయ్య మాట్లాడుతూ.. గ్రామంలో డ్రైనేజీలు, జగ్యాతం డాలో శ్మశాన వాటిక, గ్రామ స్టేజీ వద్ద ఇరువైపులా బస్ షెల్టర్ నిర్మాణాలు వంటి సమస్యలను విన్నవించారు. బీఆర్ఎస్ నాయకులు జల్లి ఆనందరావు, తేజావత్ రామోజీ, బానోతు కీమా, కూరాకుల సత్యం, రామారావు, గోపాలరావు, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణ

పెనుబల్లి, జూలై 16: స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న అమ్మబాట- అంగన్‌వాడీ బాట కార్యక్రమంలో భాగంగా మండలంలోని లంకపల్లి సర్కిల్ పరిధిలోని అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ సుజాత మాట్లాడుతూ రెండున్నర సంవత్సరాలు నిండిన ప్రతి చిన్నారిని అంగన్‌వాడీకి పంపించేలా వారిని తీసుకువచ్చే బాధ్యత అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు తీసుకోవాలన్నారు. అనంతరం లంకపల్లిలో అమ్మమాట- అంగన్‌వాడీ బాట ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో లంకపల్లి సర్కిల్ పరిధిలోని అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

సంక్షిప్తం..

'రాయల'ను సత్కరించిన మేయర్ దంపతులు

ఖమ్మం, జూలై 16: తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించాక ఖమ్మం వచ్చిన రాయల నాగేశ్వరరావును కేఎంసీ మేయర్ పునుకొల్లు నీరజ దంపతులు కలిశారు. ఖమ్మంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్లో మంగళవారం నిర్వహించిన అభినందన సభలో రాయల నాగేశ్వరరావును మేయర్ దంపతులు నీరజ, రామబ్రహం శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్లు

ఖమ్మం సిటీ, జూలై 16: జిల్లాలోని దివ్యాంగులకు అర్హత సర్టిఫికెట్లు జారీ చేసే నిమిత్తం జిల్లా సార్వజనీన ఆసుపత్రిలో అధికారులు మంగళవారం సదరం క్యాంపు నిర్వహించారు. సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్‌కుమార్ పర్యవేక్షణలో ఎముకలు, కీళ్లు- 77, కంటి చూపు- 15, వినికిడి- 13, మానసిక వైకల్యం- 24 మంది కలిపి మొత్తం 129 మందిని ఆయా విభాగాల వైద్యులు పరీక్షించారు. వారిలో 82 మందిని అర్హులుగా గుర్తించారు. 47 మందిని తిరస్కరించారు. కాగా ఆన్‌లైన్‌లో 160 మంది స్లాట్ బుక్ చేసుకోగా 129 మంది హాజరవగా.. 31 మంది గైర్హాజరయ్యారు. గతంలో రిజెక్ట్ అయిన దరఖాస్తుల్లో 13 మందికి మరోసారి వైద్య పరీక్షలు నిర్వహించడం గమనార్హం.

విద్యార్థులకు నోట్‌బుక్స్ అందజేత

పెనుబల్లి, జూలై 16: లయన్స్‌క్లబ్ ఆఫ్ సప్తగిరి వీఎం బంజర ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని నాయకులగూడెం, లంకాసాగర్, సూరయ్యబంజర, కొండ్రుపాడు, పాతకారాయిగూడెం గ్రామాల్లోని 10 యూపీఎస్, ప్రైమరీ పాఠశాలల విద్యార్థులకు నోట్‌బుక్స్‌ను లయన్స్ క్లబ్ సభ్యులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం, డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ ఎస్‌కే అబ్దుల్‌సలాం, ప్రెసిడెంట్ శ్రీదరాల సుబ్బారావు, ఫస్ట్‌ప్రెసిడెంట్ నాళ్ల జయరాం, క్లబ్ బాధ్యులు నేరేటి బాబురావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వెండికిరీటం బహూకరణ

పెనుబల్లి, జూలై 16: మండలంలోని ముత్తగూడెం గ్రామంలో ఉన్న శ్రీసీతారామాంజనేయస్వామి ఆలయంలో ఉత్సవ మూర్తులకు వేమిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, పద్మావతి దంపతులు రూ.1.20 లక్షలు విలువ గల వెండి కిరీటాలను మంగళవారం అందజేశారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి వెండి కిరీటాలను బహూకరించారు.

15వ బెటాలియన్ కమాండెంట్‌గా చటర్జీ

సత్తుపల్లి, జూలై 16: మండలంలోని గంగారం 15వ బెటాలియన్ కమాండెంట్‌గా పీజేపీసీ చటర్జీ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. బెటాలియన్ అదనపు కమాండెంట్ పీ వెంకటరాములు కమాండెంట్ చటర్జీకు పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం బెటాలియన్‌లో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న అధికారులను పరిచయం చేసుకున్నారు. కార్యక్రమంలో బెటాలియన్ సహాయ దళాధిపతి ఎస్‌డీ రంగారెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

చిన్నారులను అంగన్‌వాడీలో చేర్పించాలి

సత్తుపల్లి, జూలై 16: మూడేళ్లు నిండిన చిన్నారులను దగ్గరలోని అంగన్‌వాడీ కేంద్రంలో చేర్పించాలని కల్లూరు సీడీపీవో మెహరున్నిసాబేగం అన్నారు. 'అమ్మమాట- అంగన్‌వాడీ బాట'లో భాగంగా మంగళవారం మండలంలోని చిన్న కోరుకొండి సెక్టార్ పరిధిలోని పెద్దకోరుకోండి గ్రామంలో బడిబాట ర్యాలీ నిర్వహించారు. అంగన్‌వాడీల్లో చదువుతోపాటు, చిన్నారులకు ఆటపాటలు, పౌష్టికాహారం అందించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు నాగమణి, రత్నకుమారి, రాజేశ్వరి, తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.

వైరా టౌన్‌లో..

వైరాటౌన్, జూలై 16: వైరా మున్సిపాలిటీ పరిధిలోని మధిర ప్రాజెక్ట్ సెక్టార్ 1, 8 అంగన్‌వాడీ కేంద్రాల్లో ఐసీడీఎస్ ఏసీడీపీవో ధనమ్మ, మున్సిపాలిటీ చైర్మన్ జైపాల్, సెక్టార్ సూపర్‌వైజర్ మాలతి ఆధ్వర్యంలో మంగళవారం చిన్నారులకు అమ్మ మాట-అంగన్‌వాడీ బాట ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు పీ అనిత, అన్నపూర్ణ, రాధ, సుజాత, మని, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

మిస్ట్‌లో ఎంప్లయీ బ్యూలిటీ ట్రైనింగ్

సత్తుపల్లిటౌన్, జూలై 16: స్థానిక మదర్‌థెరిస్సా ఇంజినీరింగ్ కళాశాలలో ఐటీ సంస్థ లైన్, కాగ్నిజెంట్, ఆక్సెంచర్, ఐబీఎం సంస్థల్లో ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ ఇంజినీర్ ఉద్యోగ సాధన కోసం నైపుణ్య శిక్షణ కార్యక్రమాన్ని మాక్స్‌స్కిల్ ల్యాబ్ హైదరాబాద్ వారి సౌజన్యంతో మంగళవారం నిర్వహించారు. మ్యాక్స్ సంస్థ డైరెక్టర్ ఎం మహేశ్‌కుమార్, ఆపరేషన్స్ మేనేజర్ ఎం మనోజ్, ప్రముఖ ట్రైనర్స్ సీహెచ్ ప్రవీణ్‌కుమార్, ఏ జోహార్‌బాబు, కే ప్రభాకర్‌రావు ఆధ్వర్యంలో టీసీఎస్ ఎన్‌క్వైట్ పరీక్షకు శిక్షణ ఇచ్చారు. శిక్షణలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ డాక్టర్ చలసాని హరికృష్ణ మెమోంటోలు అందజేశారు. కార్యక్రమంలో ఇంజినీరింగ్ డీన్ డాక్టర్ జాకీర్‌హుస్సేన్, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ ఎంవీ రామచంద్రరావు, ప్లేస్‌మెంట్ అండ్ ట్రైనింగ్ ఆఫీసర్ టీ రాఘవరాజు, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కిష్టారం డీసీసీబీ వైస్ చైర్మన్‌గా ఈశ్వరి

సత్తుపల్లిటౌన్, జూలై 16: మండలంలోని యాతాలకుంట గ్రామానికి చెందిన తాటి ఈశ్వరిని కిష్టారం డీసీసీబీ వైస్ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఆమెను కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నాయకులు మట్టా దయానంద్ సన్మానించి స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కిష్టారం సొసైటీ డైరెక్టర్ నరుకుల్ల అప్పారావు, చింతా లక్ష్మీనారాయణ, యాతాలకుంట మాజీ సర్పంచ్ తాటి మోహన్‌రావు, మాజీ వైస్‌సర్పంచ్ రాంప్రసాద్, కిష్టారం, యాతలకుంట గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

నేషనల్ అడ్వాన్స్ లీడర్‌షిప్ క్యాంపునకు ఎంపికైన జేవీఆర్ ఎన్‌సీసీ క్యాడెట్

సత్తుపల్లిటౌన్, జూలై 16: స్థానిక జేవీఆర్ కళాశాలలో బీఏ తృతీయ సంవత్సరం చదువుతున్న ఎన్‌సీసీ క్యాడర్ మెచ్చు ఆదర్శ్ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నేషనల్ అడ్వాన్స్ లీడర్‌షిప్ క్యాంపునకు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా క్యాంపు ఎన్ఐటీ రూర్కెలా, ఒరిస్సా రాష్ట్రంలో ఈ నెల 2 నుంచి 13వ తేదీ వరకు జరిగిన క్యాంపులో టీంవర్క్, టీం బిల్డింగ్ ల